# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 10 నవంబర్ 2024

Digital Edition







## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం



ప్రజా గొంతుక డెస్క్ ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కేంద్రాల్లోనే 25 రోజులుగా ఉంటే, మొలకలొస్తుంటే రేవంత్ సర్కారుకు ఏ మాత్రం సిగ్గనిపిస్తలేదా అని మండిపడ్డారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.'ట్రాన్స్పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్, హమాలి చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వ వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని చెప్పారు. రైతుల ధాన? కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతీ-ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## రాష్ట్రంలో హిట్లర్ పాలన



ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో ఆడపిల్లలకు రక్షణ లేకుండాపోయిందని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టులపై శనివారం ఆమె నగరి నుంచి మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో హిట్లర్, గడాఫీల పాలన సాగుతోంది. వ్యక్తిత్వ హననం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. ఒక మహిళ హోం మంత్రిగా ఉన్నప్పటికీ.. స్త్రీలకు రక్షణ లేకుండా పోయింది. అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే ఆమె ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు."తప్పుడు కేసులు పెట్టి.. అక్రమ అరెస్టులు చేస్తున్నారు. పీఎస్లకు తీసుకెళ్లి చిత్రహింసలు పెడుతున్నారు. సుధారాణి, వెంకట్రెడ్డి దంపతులను దారుణంగా కొట్టారు. కోర్టులో కూడా ఇదే విషయాన్ని జడ్జికి ఆ దంపతులు చెప్పారు. అరెస్ట్ చేసిన వాళ్లలో కొందరిని కోర్టులో హాజరుపర్చడం లేదు. వైఎస్ జగన్, వైఎస్సార్సీపీలపై దారుణమైన పోస్టులుపెడుతున్నారు. మరి టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై చర్యలెందుకు తీసుకోవడం లేదు?" అని రోజా నిలదీశారు.

## మోదీజీ కులగణన మొదలైంది.





ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే సాగుతోంది.. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ చేశారు. మోదీజీ తెలంగాణలో కుల గణన సర్వే ప్రారంభమైంది.. అంటూ టీవీ9 వీడియోను షేర్ చేశారు.దీంలోనే అభివృద్ధి సాధ్యం అంటున్నారు. తెలంగాణ ఎన్నికల్ల కులగణన హామీతో పాటు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ఇప్పటికే ప్రకటించింది. కులగణనకు ముందు రాష్ట్రంలో పర్యటించిన రాహుల్ గాంధీ.. కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. దీని ద్వారా అభివృద్ధి ఫలాలు వారికి ఏ విధంగా అందించవచ్చనే అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ కులగణన కొనసాగుతుండటంపై రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ చేశారు.మోదీ జీ తెలంగాణలో నేటి నుంచి కులగణన మొదలైంది. రాష్ట్రంలోని ప్రతి వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి మేము దీని నుంచి పొందిన డేటాను ఉపయోగిస్తాము. త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుంది. దేశంలో సమగ్ర కుల గణన చేపట్టడం బీజేపీకి ఇష్టం లేదన్న సంగతి అందరికీ తెలిసిందే.. నేను మోడీ జీకి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను.. దేశవ్యాప్తంగా కుల గణనను మీరు ఆపలేరు. ఈ పార్లమెంట్లోనే కుల గణనను ఆమోదించి.. రిజర్వేషన్లపై 50% గోడను బద్దలు కొడతాం".. అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు

## సీ ప్లేన్ లో సీఎం




ప్రజా గొంతుక డెస్క్ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, తదితరులు దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైలం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ముఖ్యమంత్రి సందర్శించారు. అంతకు ముందు శ్రీశైలంలోని పాతాళ గంగలో సీ ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. పౌరవిమానయాన శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, ఎఫ్ఏసీసీఐ భాగస్వాములుగా ఉన్నారు.విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సేవలను లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు.. ఆ తర్వాత కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు.. మరికొందరు ప్రజాప్రతినిధులు.. అధికారులతో కలిసి సీ ప్లేన్లో విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్లారు. అయితే, సీప్లేన్ పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో పిచ్చాపాటిగా మాట్లాడారు సీఎం చంద్రబాబు.. రాబోయే రోజుల్లో రెండు, మూడు విమానాలు వచ్చే అవకాశం ఉందన్నారు.. పచ్చదనం, జలాల మధ్య శ్రీశైలంలో సీ ప్లేన్ చాలా అందంగా ఉందన్న ఆయన.. భారత్ లో మార్కెటింగ్ చేసుకోలేకపోతున్నాం అన్నారు.. అయితే, సీ ప్లేన్, బోట్లు, రోడ్డు రవాణాను లింక్ చేస్తేబాగుంటుందన్నారు సీఎం చంద్రబాబు.. శ్రీశైలంలో ఎంత భూమి అందుబాటులో ఉందని వివరాలు తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు.. అయితే, 5 వేల ఎకరాలు ఉందని సమాధానం చెప్పారు అధికారులు.. పాతాళ గంగ మట్టి రోడ్డు వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు.. ఇక, విజయవాడ నుంచి సీ ప్లేన్లో శ్రీశైలం చేరుకున్న ఆయన.. రోప్ వేలో పాతాళ గంగ నుంచి శ్రీశైలం చేరుకున్నారు. ఆలయ అర్చకులు సీఎం చంద్రబాబుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఇంటింటి కుటుంబసర్వేపై భట్టి సమీక్ష సమావేశం



ప్రజా గొంతుక డెస్క్ సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్లు, ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష జరిపారు. సర్వేకు సంబంధించి అధికారులకు డిప్యూటీ సీఎం పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ఈరోజు నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లతో కలెక్టర్లు విస్తృతంగా మాట్లాడాలని చెప్పారు. మంత్ర ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశం మొత్తం తెలంగాణను గమనిస్తోందని.. ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయన్నారు. ఎన్యుమరేటర్లతో కలెక్టర్లు ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు వెంటనే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

# కంపెనీ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 09:



మెదక్ జిల్లా శివంపేట మండలం, పోతులబోగూడ గ్రామ శివారులోని గల పౌల్ట్రీ ఫార్మా హౌసెస్ కంపెనీ పై అధికారుల తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొంతన్ పల్లి, పోతులబోగూడ ముందు ఆందోళన చేపట్టారు. పోతుల బోగోడ శివారులోని సుగుణ కంపెనీలోని కోడి ఎరువు ఇతర కలుషిత పదార్థాలను కొంతన్ పల్లి గ్రామ శివారులో పారబోయడం వల్ల చెరువులో మీరు కచ్చితంగా తయారవుతుందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. చెరువులోని కలుషిత నీరు తాగి పశువులు, చెరువులను చేపలు చనిపోతున్నాయని, మహిళల బట్టలు ఉత్కరానికి వెళ్లి అనారోగ్య పాలవుతున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. ఎవరైనా చనిపోతే చెరువులలో స్థానాలు చేయడానికి గ్రామస్తులు చేయలేని పరిస్థితి నెలకొంది. కంపెనీ నుంచి దుర్వాసనతో కొంతన్ పల్లి కి వచ్చే విద్యార్థులు రాలేకపోతున్నారని మండిపడ్డారు. కంపెనీ చుట్టుపక్కల పొలాల్లో ఏదైనా పంట వేస్తే చీడపీడతలతో పంట పడడం లేదన్నారు. కాలుష్యకారక వ్యర్థాలు కోడి ఎరువులను, పారబోసు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న పౌల్ట్రీ ఫార్మ్ హౌసెస్ పై గతంలో ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం లేదని, కంపెనీకి బడా నాయకుల అండదండలు ఉన్నాయని సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సుగుణ పౌల్ట్రీ హౌసెస్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి.

మెదక్ ఆర్డిఓ రమాదేవి ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)



ఈ నెల 9, 10 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 క్యాంపెయిన్, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 క్యాంపెయిన్ ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆర్డీవో రమాదేవి తెలిపారు.. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు (లేదా) 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు,శనివారం %ూూ% నెం.139 మరియు 140 మెదక్ టౌన్ మరియు మండలంలో ప్రత్యేక ప్రచార దినాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారం 6- కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి,ఫారం 7జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి, ఫారం 8 ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి (ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త %జూ×జ%, దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి). అని తెలిపారు.ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలు,ఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు (%దీూూ%) ఆయా పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం (లేదా) కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారుఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు. %జశీవతీం.వఱఎ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా (లేదా) %ఎశీవతీ నవశ్రీజూశ్రీఱఅవ% మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# కులగణన అవగాహనా సదస్సు లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

నిన్న హైదరాబాద్ లో బోయిన్పల్లి లో జరిగే కుల జన గణ సమగ్ర కుటుంబ సర్వే అవగాహనా సదస్సు విధి విధానల పై సమీక్ష సమావేశం నకు ముఖ్య అతిథు గా విచ్చేసిన రాహుల్ గాంధీ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన కుల జన గణ కుటుంబ అవగాహన సదస్సు లో పాల్గొన్న నర్సాపూర్ సిద్దిపేట దుబ్బాక నియోజకవర్గాల ఇంచార్జి లు ఆవుల రాజి రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పూజల హరి కృష్ణ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

# సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు తో శ్రీ చైతన్య మరో మైలురాయి.విద్యా రంగ చరిత్రలో అపురూప ఘట్టం.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 9 చిక్కిరి శ్రీకాంత్




శ్రీ చైతన్య విద్యాసంస్థల ల్యాండ్ మార్క్ ఈవెంట్ప్రతిభతో అబ్బురపరిచిన చిన్నారులు 20 రాష్ట్రాల నుండి 10,000 మంది విద్యార్థులు 3గంటల్లో 600 మ్యాక్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం100 రోజుల్లో విద్యార్థులను నిష్ణాత్తులుగా మార్చే శ్రీ చైతన్య ప్రత్యేక శిక్షణ. హైదరాబాద్,2024 భారతదేశంలో ప్రముఖ విద్యాసంస్థలుగా పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరో మైలురాయిని అధిగమించారు.నవంబర్ 6న ప్రతిష్ణాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్ లో 20 రాష్ట్రాల నుండి10,000 మంది శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డ్ సృష్టించారు.ఈ ఘనత సాధించిన విద్యార్థులు 3-10 సంవత్సరాలలోపు చిన్నారులు కావడం విశేషం.ఈ ఈవెంట్ కు యూకే లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగా నిలిచి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అభినందనలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు.శ్రీ చైతన్య విద్యా సంస్థలకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు పథకాన్ని ప్రధానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ: దేశవ్యాప్తంగా మా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సాధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టం అని చిన్నారులు ప్రతిభను కొనియాడారు.2018 లో2.5-5 సంవత్సరం వయసు గల 100 మంది విద్యార్థులు 100 దేశాల మ్యాప్లను పఠించి,భౌగోళిక అవగాహనలో సాధించిన అద్భుతమైన ఫీట్ గురించి 2022లో 601మంది విద్యార్థులు 118 అంశాలను పఠించి 10 రాష్ట్రాల్లో పరమాణు చిహ్నాలుతో కూడిన ఆవర్తన పట్టికను ప్రదర్శించిన విద్యార్థుల గురించి,2023 లో2,033 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో ఒకటి నుండి 100 వరకు గుణంకర పట్టికలను పఠించి నాటి ప్రపంచరికార్డులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇది కేవలం 100 రోజుల్లోనే మా అధ్యాపకులు ఇచ్చిన అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనం అని తెలిపారు.ఈ ఏడాది సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ శ్రీ చైతన్య విద్యార్థుల సాధించినందుకు మేము గర్వపడుతున్నాం ఇది మన విద్యా వ్యవస్థకు నూతన ఉత్సాహాన్ని మరియు ప్రేరణ అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.39 సంవత్సరాలకు పైగా జాతీయ,అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో విజయాలను సొంతం చేసుకోవడంలో శ్రీ చైతన్య స్కూల్ స్థాయి నుండి సమగ్రహ శిక్షణ పద్ధతులు,అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ఆధునిక వనరులు విద్యారంగంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించేలా విద్యార్థులను తయారు చేశాం. అంతేకాకుండా ఒలంపియాడ్స్, ఐఐటి, జేఈఈ,నీట్ లో అత్యుత్తమైన శిక్షణ ఇస్తూ జేఈఈ మెయిన్స్ %ఆ% అడ్వాన్స్ మరియు నీట్ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన తల్లిదండ్రుల నమ్మకాన్ని,జాతిగర్వించే విశ్వ విజేతలను అందిస్తుంది శ్రీ చైతన్య. ఈ సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు మా విద్యాసంస్థ ప్రతిభ మరియు కృషి యొక్క గుర్తింపు. ఈ సందర్భంగా తమ విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తుచేస్తూ సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు అధ్యాపకులకు ప్రపంచ స్థాయి గుర్తింపును ఇచ్చిన యూకే వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు

యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు. తమ విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తుచేస్తూ సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు అధ్యాపకులు ప్రపంచసాయి గుర్తింపునించిన ఇంకెవరు బుక్ ఆఫ్ రికార్డు యజమానియానికి హైదరాబాద్ జీన్ ఏటీఎం కాసిం ఆలీ, ప్రిన్సిపల్ ప్రకాష్ నాథ్, డీన్ వెంకటయ్య, ప్రైమరీ మరియు ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు కల్పన, భార్గవి, ఏ. ఓ నరసింహా, కోఆర్డినేటర్ రమేష్,తులసి రమ్య అభినందనలు తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి అన్నారు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో సమగ్ర కుటుంబ సర్వేను కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు తద్వారా పథకాలు కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ వినోద్ స్థానిక నాయకులు రవీందర్ రెడ్డి సందేశ్ ఎన్యుమరేటర్లు జోత్స్నా ఝాన్సీ రాణి జ్యోతి మల్లన్నబస్తి వాసులు పాల్గొన్నారు

# అభివృద్ధికి నిధులు కేటాయించండి జలమండలి

## ఎండికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్ రామచంద్రపురం పటాన్చెరు డివిజన్లో పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా డివిజన్లో పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసి కి కేటాయించాలని కోరారు ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు



# డాక్టర్ చెరుకు సుధాకర్.ను

## కలిసిన మలిదశ ఉద్యమకారులు.



హైదరాబాద్ నవంబర్ 8 తార్నాక.ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా పనిచేసి ఆనాటి సమైక్య పాలకులు పెట్టిన కుట్ర కేసులో పిడి యాక్ట్ ను కూడా ఎదిరించి జైలు నిర్బంధాలను ఎదిరించి న తొలి.మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ను హైదరాబాదులోని తార్నాకలో మలిదశ ఉద్యమకారులు కలసి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే ఉద్యమకారుల సమస్యలపై వారి ఆవేదనను డాక్టర్ చెరుకు సుధాకర్ తో చర్చించారు ఈ సమావేశంలో గురుజాన్ని వెంకటేశం గౌడ్ రామగిరి ప్రకాష్ గొల్లపల్లి నాగరాజు సుల్తాన్ యాదగిరి గుండె రవీందర్ జి కుమారస్వామి కుతాడి సుధాకర్ కె చంద్రశేఖర్ ప్రసాద్ కృష్ణ కుమార్ యాదవ్ గుండ్ల జంగం గౌడ్ పల్లె నరసింహ సంగిశెట్టి జనార్ధన్ ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి. ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):

కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి.కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి.సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది. వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, టి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత మున్సిపాలిటీ, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు,హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియుకుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు,కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన బీజేపీ నాయకురాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 09:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన నారాయణ గారి పోచమ్మ స్వామి దంపతుల కుమార్తె అర్చన వివాహానికి తన వంతు సహాయంగా కవిత శంకర్ రెడ్డి బిజెపి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సభ్యులు కవిత శంకర్ రెడ్డి దంపతులు పట్టుచీరె అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శంకర్ రెడ్డి బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు సంఘసాని రాజు, సారా శ్రీపాల్, వంజరి శ్యామ్, శివంపేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింట కుటుంబ సర్వే శురు.

జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న హౌస్ లిస్టింగ్ 100% పూర్తి చేయడానికి పగడ్బందీగా చర్యలు
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి)





మెదక్ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ ,సిపిఓ, డిపిఓ, మున్సిపల్ కమిషనర్, బిసి, ఎస్సి,పంచాయతి రాజ్, డిఆర్డీఓ, మండల, మున్సిపల్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా. సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇంకా మిగిలి ఉన్న తాళాలు వేసిన ఇంటి యజమానులకు సమాచారం అందించి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాటెలుకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు.ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. అంతకుముందు .కలెక్టర్ సర్వే నిర్వహణ ఫామ్ ని నింపే విధానం పై పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు..హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఇంకా మిగిలి ఉన్న వాటిని 100% పూర్తి చేయాలని, సర్వే వెంటనే మొదలు పెట్టాలని, ..రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వే నిర్వహణకు గాను ప్రభుత్వం ద్వారా ప్రొఫార్మాలు 8 పేజీల రూపంలో అందించడం జరిగిందని 01 నుంచి 14 వరకు సామాజిక వివరాలు, 15 నుండి విద్యా వివరాలు, 19 నుండి ఉద్యోగ ఉపాధి వివరాలు, 30 వ కాలం నుండి భూమి వివరాలు, 41 నుండి రిజిస్ట్రేషన్ వివరాలు, 45 నుండి రాజకీయ నేపథ్యం, 47 వలస నేపథ్యం, తోపాటు పార్ట్ 2 లో కుటుంబ సమగ్ర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

బొల్లారం మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు స్థానిక పాత బస్టాండ్ వద్ద కౌన్సిలర్ చంద్రారెడ్డి మరియు మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ నరసింహారాజు స్థానిక నాయకులు సంపత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు చంద్రారెడ్డి చక్రపాణి విట్టల్ చారీ రమేష్ రెడ్డి మధుకర్ రెడ్డి రవీందర్ రెడ్డి బషీర్ ఇమ్రాన్ ధర్మ రావు శంకర్ సతీష్ సోహైల్ నవీన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన



ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్
ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

పటాన్‌చెరు సాకి చెరువు వద్ద సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాటు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి సూర్య భగవానుడి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ ఉత్తర భారతీయుల ఆరాధ్య దైవమైన సూర్య భగవానుడికి ఈ ఆలయం నిర్మించడం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని పటాన్‌చెరు ప్రాంతం భిన్నత్వంలో ఏకత్వానికి ఒక నిదర్శనమని ఇక్కడ నివసించే ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు సూర్య భగవానుడిని ఆరాధించే ఛట్ పూజతో సూర్య దేవాలయం అవసరం స్పష్టమవుతుందని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ శ్రీధర్ చారి గూడెం విక్రం రెడ్డి సందీప్ షా జై కిషన్ సంజయ్ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అనేక మంది ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## జిన్నారం మండల ప్రజలకు నూతన బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించిన జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్




ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో సికింద్రాబాద్ జిన్నారం శివనగర్ బస్సు ఏర్పాటుకు కృషిచేసిన జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మండలంలోని వావిలాల లక్ష్మీ గూడెం జిన్నారం ఓట్ల దాది గూడెం సోలక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కొత్తగా ఏర్పాటు చేసిన బస్సును వావిలాల జిన్నారం గ్రామంలో పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించరు గత కొన్ని రోజులుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి గ్రామాలకు పట్టణాలకు వెళ్లలేకుండా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీపీ జీడిమెట్ల డిపో అధికారులతో మాట్లాడి నూతనంగా 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది ఈ బస్సు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో మూడు ట్రిప్పులు సికింద్రాబాద్ జిన్నారం శివనగర్ రూట్లల్లో తిరుగుతుందని తెలిపారు ప్రజలకు ఇలాంటి సౌకర్యం లేకుండా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ జిన్నారం మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వావిలాల జిన్నారం గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# బుర్ర వెంకటేశం తెలంగాణ విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి కి విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్ప



విద్యా హక్కు చట్టాన్ని మరియు బాలల విద్యను దృష్టిలో ఉంచుకొని "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను తీసుకోవడానికి విద్యాశాఖప్రధాన కార్యదర్శి మెమో నెంబర్ 1112 ద్వారా 36,559 ఎస్జిటి ఉపాధ్యాయులను, 3414 ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాకుండా పాఠశాలలను ఉదయం 9 గంటల నుండి మ. 1 గంటల వరకే (ఒంటి పుట)నే నిర్వహించాలని ఈ ఉత్తర్వుల సారాశం.ప్రభుత్వ పాఠశాలపై దిగజారుతున్న విశ్వాసానికి ఈ ఆదేశాలు తల్లిదండ్రులలో మరింత ఆవేదనకు గురి చేస్తుంది. విద్యా హక్కు చట్ట ప్రకారం సంవత్సరం లో ప్రాథమిక పాతాశాలలు 200 పనిదినాలు మరియు 800 బోధనా గంటలుగా నిర్ధారించాడమైనది. అంతే కాకుండా ఉపాధ్యాయులకు జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరిత్యాలలో సహాయ విధులు మరియు పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులను మినహాయించి టిచర్లను ఏ ఇతర విద్యేతర పనులకు పంపకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుటకు జారీచేసిన ఉత్తర్వులు విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి రావడమే కాకుండా బాలల విద్యా హక్కు ను కూడా ఉల్లంగించినట్లు అయితుంది.మనందరికి తెలుసు ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలి నాలి చేసుకునే వారే .దళిత బహుజనులే . సగం పూట బడులు నడపడం వలన పిల్లలు ఇంటికి వస్తే ఎవరు ఉండరు కాబట్టి ఆ సగం పూట కూడా బడికి కాకుండా పనికి వెళ్లే తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట తీసుకుపోతారు . చాలా ప్రమాదం ఈ చర్య. మళ్లీ బడులకు రావడం అలవాటు కు సమయం పడుతుంది. దసరా దీపావళి పండుగల తరువాత ఇంకా అందరు పిల్లలు బడులకు తిరిగి రాలేదు. అంతలోనే ఈ సర్వే పనుల వలన బడులు మూత. పిల్లల సామర్థ్యాల పై చాలా ప్రభావం పడుతుంది .అసలే నాణ్యమైన విద్య అందించడంలో రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ అచీవ్ మెంట్ సర్వే ఎన్ ఏ ఎస్ నివేదిక ద్వారా తెలియ వచ్చింది. ఇక ప్రభుత్వ పాఠశాలలల్లో ఎస్ సి, బి సి, ఎస్టీ సామజిక వర్గాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఇంకా ఎక్కువ ఆందోళనకరంగా ఉన్నాయి. మొత్తంగా ఈ మన రాష్ట్రం, అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రం బాలలు తక్కువ అభ్యసన సామర్థ్యాలు కలిగి ఉన్నారు. ఈ మధ్యనే మీ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విద్య అందించడానికి వేలాది మంది ఉపాధ్యాయులను నియమించి నందుకు తల్లిదండ్రులు ఫౌర సమాజం హర్షించింది. కాని ఈ సంతోషం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను బోదనేతర పనులు అప్పజెప్పడం వలన విద్యార్థుల బోధన కుంటుపడడమే కాకుండా విద్యార్థులు బడిమానేసి ప్రమాదం ఎంతైనా ఉంది. విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని విజ్ఞప్తి.ఈ కార్యక్రమం హైదరాబాద్ జిల్లా ఎం వి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎ వి ఎం స్వామి బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మినారాయణ, కృష్ణ మెదలగు వారు మేమొరండమ అందచెయడం జరిగింది.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షురూ మెదక్ జిల్లా కలెక్టర్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 09:

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణలో భాగంగా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రోజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన పుస్తకంలో మొత్తం 56 అంశాలు ఉంటాయని ఎలాంటి అనుమానాలు సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచార సేకరణతో నమోదు చేయాలని సూచించారు.సమావేశంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి




కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్లో డిసెంబర్ 7, 8 తారీఖులలో సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభల జయప్రదం కొరకై సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ విరాళాల సేకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే పార్టీ జిల్లా మహాసభలను ఆర్థిక హార్థిక సహకారం అందించి జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు ఆహ్వానితులు, పరిశీలకులు రాష్ట్ర నాయకుల తో కలిపి 350 మంది సభ్యుల వరకు పాల్గొంటారని పార్టీ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని రానున్న కాలంలో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలను రూపొందించుకొనుటకు ఈ మహాసభలు జరుగుతున్నాయని గతంలో జిల్లావ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లాలో ఉన్న పారిశ్రామిక కేంద్రాల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించి సంక్షేమ బోర్డు ద్వారా పెన్షన్లు , స్కాలర్షిప్లు, ఉచిత వైద్యం అందించాలని ఆందోళనలు పోరాటాలు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందని సమస్యల పరిష్కారం కొరకై పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ దేవదానం, రావుల స్వాతి పార్టీ కార్యకర్తలు దుర్గా నాయక్, యాదవరెడ్డి, ప్రవీణ్, సద్దాం, చాంద్ పాష ,శేఖర్ గౌడ్ ,అలీ భాయ్ , ఆది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేట్ పదవుల్లో మైనార్టీలకు సముచిత న్యాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హాఫీజ్.



ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)

మండల కేంద్రమైన పాపన్నపేటలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా మైనార్టీలకు నామినేట్ పదవుల్లో సముచిత న్యాయం చేయాలని పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది,ఇంతవరకు మైనార్టీలు, నామినేట్ పదవులు ఎవరికి దక్కలేదు, కావున కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలపై పెద్దపీట వేస్తుందని భావించడం జరుగుతుందని మీడియా ముఖంగా ఎండి హాఫీజ్ తెలుపడం జరిగింది, ఎన్నికల హామీలలో పాపన్నపేట గ్రామ జామే మజీద్ పక్కనున్న స్మశాన వాటిక గోడ నిర్మాణానికివాగ్దానం ఇవ్వడం జరిగింది, నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## చాకరిమెట్ల ఆలయానికి భక్తుల తాకిడి.



హనుమాన్ నామస్మరణతో మారుమోగిన పరిసర ప్రాంతాలు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 09 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ సమీపంలోని గల చాకలి మెట్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం శనివారం పర్వదినం సందర్భంగా భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు తో పాటు, అభిషేకాలను నిర్వహించిన భక్తులు,ఆలయానికి విచ్చేసిన భక్తజన సందేహానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగింది. ఆలయానికి వచ్చేన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ పూజారులు, భక్తులు అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామీణ హమాలీ ఎగుమతి దిగుమతి కాటా రెట్లు,అలవెన్స్ పెంచాలి

టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి
ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామంలోని రామాలయం గుడి వద్ద గ్రామీణ హమాలీల కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పాల్గొని మాట్లాడుతూకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతన చట్టం అమలు చేయటంలో పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు.గ్రామీణ హమాలీ ఎగుమతి దిగుమతి కాటా రెట్లు మరియు అలవెన్స్ పెంచాలని ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మండలంలోని ధాన్యం కమీషన్ వ్యాపారస్తులు రైతులు ఆలోచించి పెంచాలని రోషపతి కోరారు అర్హులైన గ్రామీణ హమాలీలకి డబల్ బెడ్ రూమ్ సౌకర్యం కల్పించాలని అలాగే గ్రామీణ హమాలీలకి వృద్ధాప్యం పింఛన్ నెలకు 5000 ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో హమాలీలమేస్త్రి కొండలు, మల్లయ్య బ్రహ్మం రవి పురుషోత్తం మేస్త్రీలతో పాటు కార్మికుల పాల్గొన్నారు



## హెచ్ ఏ డబ్ల్యూ యు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కర్క నాగరాజు




బాలానగర్ ప్రజా గొంతుక

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ హెచ్.ఎ.ల్ పరిశ్రమలో ఇటీవల జరిగిన యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో భాగంగా బియంయస్ యూనియన్ పై హెచ్ ఏ డబ్ల్యూ యు యూనియన్ కూటమి విజయం సాధించిన సందర్భంగా శనివారం జరిగిన యూనియన్ అన్వల్ జనరల్ బాడీ గేట్ మీటింగ్ లో ఐ.యన్.టి.యు.సి ప్రధానకార్యదర్శి కర్క నాగరాజు కు గుర్తింపు యూనియన్ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రకటించారు.అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని యూనియన్ కూటమి ని గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడుపాయల వన దుర్గ భవాని మాతని దర్శించుకున్న మెదక్ జిల్లా జ్యుడీషియల్ జెడ్జ సిరి సౌజన్య.




ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)

శనివారం రోజునమెదక్ జిల్లా జ్యూడిషల్ జడ్జ్ సిరి సౌజన్య శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు,వీరికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వీరి వెంట పోలీస్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజా గొంతుక మెదక్ ప్రతినిధి:
(హవేలీఘనపూర్)





ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు, హవేలీ ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో.స్పెషల్ క్యాంపింగ్ డే జిల్లా కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 లో భాగంగా మెదక్ జిల్లావ్యాప్తంగా ఈరోజు (శనివారం), రేపు (ఆదివారం) నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు, నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు,మార్పులు సవరణకు,వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు,నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ -6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం - 7, సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్లైన్లో %జశీవతీం.వఙఅ.న్రశీజ.అఅ% వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# మహేశ్వరం నియోజకవర్గం మీడియా కో - ఆర్డినేటర్ గా కప్పాటి పాండురంగా రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 9 చిక్కిరి శ్రీకాంత్



టీపీసీసీ మీడియా మహేశ్వరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఉద్యమనాయకుడు,రాజీకయానుభవం కలిగి సమర్థవంతంగా పనిచేయగలిగిన సీనియర్ రాజకీయ నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చినగారి లక్ష్మారెడ్డి నియమించారు. శుక్రవారం కెఎల్అర్ తన క్యాంప్ కార్యాలయం లో ముఖ్యనాయకుల సమావేశం అనంతరం పాండురంగా రెడ్డికి నియామక పత్రం అందజేసారు . ఈ సందర్భంగా కెఎల్అర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా ఇంచార్జీగా సమర్థవంతంగా పని చేయగల సామర్థ్యం వున్న నాయకుడు పాండురంగా రెడ్డి అని అన్నారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వ పథకాల పట్ల, ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకు ఉండే అపోహలను నివృత్తి చేస్తూ చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా మిడియా కోఆర్డినేటర్ ప్రముఖ పాత్ర పోషించాలని కెఎల్అర్ పాండురంగా రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమం లో పిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మర్యాద మురళీదర్ రెడ్డి, సభావత్ క్రిష్ణా నాయక్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటి సభ్యులు మదుసూదన్ రెడ్డి, డిసిసి ప్రదాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, ఎగ్గిడి క్రిష్ణవకురుమ, కౌన్సిలర్ యాదన్న రాజునాయక్,మదన్ పాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి,బాబురావు,పాండుగౌడ్, సభావట్ గణేష్ నాయక్, మహేందర్ కురుమ కౌన్సిలర్ జంగయ్య, మహిళా నాయకురాల్లు పద్మక్క, సమతక్క, అమృత నాయుడు,జగదీశ్వర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్,పోతుగంటి లక్ష్మణ్
ప్రజా గొంతుక నవంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో గల పార్టీ ఆఫీసులో అమరవీరుల సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది.ముందుగా పార్టీ జెండాను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్ ఆవిష్కరించి.అమర వీరులకు నివాళులు అర్పించారు.అనంతరం ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు కిషోర్,లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.నాడు భూమి కోసం,భుక్తి కోసం,ఈ దేశ విముక్తి కోసం 1969 నుండి ప్రతిఘటన పోరాట పంథా మార్గంలో పోరాడి అమరులైన అమరవీరులను స్మరిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో గల పార్టీ ఆఫీసులో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది.భారతదేశంలో వర్గాలు లేని ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ,అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో కూల్చివేయాలనే లక్ష్యంతో అనేకమంది ఈ దేశంలో పని చేశారన్నారు.ప్రధానంగా ఈ ప్రాంతంలో ఇలా అనేకమంది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులైనారన్నారు.వారి ఆశయాలను సాధించడమే మన లక్ష్యం అన్నారు.ప్రస్తుతం దేశంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతనధర్మాల పేరుతో,మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు.కార్పొరేట్ వ్యవస్థను,ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహిస్తూ విదేశీ పెట్టుబడులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు.దేశంలో ప్రజలు కూడు,గుడ్డ,నీడ లేక దున్నేవానికి భూమి లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు.దోపిడీ లేని ఒక నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడమే అమరవీరుల ఆశయాలను కొనసాగించడం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు యర్రగొర్ల రామారావు,పొడియం రాజు,బద్రు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలకు ఆర్టిసి బస్సులను సద్వినియోగం చేసుకోండి

కార్తీక మాసంలో పంచారామాలు దర్శించుకునే భక్తులకు శుభవార్త
టీజీఎస్ఆర్టిసి ప్రత్యేక ప్యాకేజీ ని సద్వినియోగం చేసుకోండి
పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో కార్తీక మాసంలో పంచారామాలు దర్శించుకునే భక్తులకు శుభవార్త తెలియజేస్తూ టీజీఎస్ఆర్టిసి ప్రత్యేక ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశంలో ద్వాదశ జ్యోతిర్లింగాలకున్న ప్రాధాన్యత మన తెలుగు రాష్ట్రాలలో ఉన్న పంచారామ,పంచ శైవ క్షేత్రాలకు ఉన్నదని తెలిపారు.కావున పవిత్ర కార్తీకమాసంలో పరమ శివునికి ప్రీతీ పాత్ర మైన కార్తీక సోమవారం రోజున ఈ క్రింది క్షేత్రలలో పవిత్ర శివాలాయలను దర్శించుకొనే విధంగా,టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను దిల్సుక్ నగర్ హైదరాబాద్ -2 డిపో నుండి నడుపబడుచున్నవని సూచించారు.కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 03 నుంచి ప్రతి ఆదివారం తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ - 2 డిపో నుండి పంచారామాలకు బస్సులు నడుపబడుచున్నవి.కాబట్టి భక్తులు తేది.10/11/24, 17/11/24 మరియు 24/11/24 న సర్వీస్ నెంబర్ 91006 కి రిజర్వేషన్ చేసుకోగలరు. టికెట్ ధర.3200/- ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి పంచారామా లను దర్శించు కొని మంగళవారం ఉదయం10 గంటలకు హైదరాబాద్ కు చేరుకొనును.ఇట్టి అద్భుతమైన అవకాశాన్ని భక్తులు వినియోగించు కోగలరని అన్నారు.ఈ సదుపాయాన్ని కావాలనుకునేవారు ఈ టూర్ ప్యాకేజీ సంస్థ అధికారిక వెబ్సైట్ డబ్లు డబ్లు డబ్లు.టీజీ ఆర్టీసి బస్సు.ఇన్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు తమ దగ్గరలోని బస్ స్టాండ్ తో పాటు సమీప టీజీ ఎస్ఆర్టీసి రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.ఈ టూర్ ప్యాకేజీ కి సంబంధించిన పూర్తి సమాచారం కోసం సెల్ నెంబర్ హైదరాబాద్ 2 డిపో 9959226249,7382838010 మరియు పరిగి డిపో 9959225253,9440313917,7382838354,9182330695 నంబర్లను సంప్రదించగలరు.అమరావతి (అమరేశ్వలయం)భీమవరం (సోమేశ్వరాలయం )పాలకొల్లు (క్షీర రామలింగేశ్వరాలయం)ద్రాక్షారామం (భీమేశ్వరాలయం)సామర్లకోట (కుమారరామ భీమేశ్వరాలయం). అందుబాటులో ఉన్నాయి.

# గిరిజనుల అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలి.

ఆదివాసీల ఆస్తిత్వాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే.
ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి (నవంబర్ 9 /




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( పాల్వంచ) ఆదునికతకు దూరంగా కొండకోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర పాలకులు దృష్టి సారించాలిని, ఆదివాసీలను కేవలం ఓటుబ్యాంకుగానే పాలకులు పరిగణిస్తున్నారని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర పాలకులదేనన్నారు. అడవులనే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులను ఆ అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, హరితహారం పేరుతో దాడులు, నిర్భందాలకు పాల్పడుతూ గిరిజనుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లిస్తుండటంతో గిరిజన గ్రామాలు కనీస మౌలిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సంక్షేమంకోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. కొమరంభీం, బిర్సాముండ, సేవాల్, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజ్యాంగం కల్పించిన చట్టాల అమలు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి స్ఫూర్తితో హక్కుల సాధన, పెట్టుబడి దారుల ఆదిపత్యం నుండి బైటపడేందుకు ఆదివాసీ గిరిజనులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సోంది కుటుంబరావు, బానోతు వెంకట్, గూగుల్లోతు రామచంద్రనాయక్, వెంకట్ నర్సమ్మ, భూక్య దసురు, గూగుల్లోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్







జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ పర్యవేక్షణలో వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు జగన్నాథ ఆచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులను రథంలో ఆలయం నుండి హనుమాన్ మందిరం ముఖద్వారం నుండి తిరిగి ఆలయ ప్రాంగణంలోకి చేరుకోగా రామాజీపేట భక్తులు, ప్రజలు శ్రీరామ నామస్మరణతో అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం జరిగింది అనంతరం స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమం లో భక్తులందరు స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు సాయంకాలం స్వామివారి చక్రస్నానం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు,మాజీ ప్రజా ప్రతినిధులు బి.మోహన్, వాసరి రవి,జకి లేటి హరీష్ రావు,ఆకుల మహేష్,ఆలయ కమిటీ సభ్యులు చల్ల రాజేందర్,బొయిని నరేందర్,అయిండ్లేని గంగారెడ్డి,లింబయ్య,గంగారెడ్డి,సత్యం గౌడ్,సుధీర్ రెడ్డి,ఏను గంటి రవి,రాంపతి రావు,వివిధ గ్రామాల నాయకులు,గ్రామ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అలాంటి వాళ్లంతా చరిత్ర హీనులుగా మిగిలిపోతారు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



కులగణనకు బీజేపీ అనుకూలమా..? కాదా..? అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న కులగణన సర్వేపై రాష్ట్ర బీజేపీ కీలక నేత, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తన అభిప్రాయం చెప్పాలని అడిగారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. బీజేపీ నేతల తీరు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో సర్వేను బీఆర్ఎస్ పారదర్శకంగా చేపట్టలేకపోయిందని విమర్శించారు. రెండు పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేసిన కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేస్తామని తాము ఏనాడూ చెప్పలేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని కీలక వ్యాఖ్యలు చేశారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి




ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 09లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎన్నుమలెటర్లు శనివారం రెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమలెటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు తద్వారా పథకాలు కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గుంజ వెంకటేశ్వర్లు ఎన్నిక పట్ల .హర్షం వ్యక్తం చేసిన

ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. వరికుప్పల వెంకన్న
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




జిల్లా పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామంలో జరిగిన సిపిఐఎం మండల మహాసభల నూతన మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుంజ వెంకటేశ్వర్లు కి. ఎం సిపిఎం ఐ యుతెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న విప్లవ అభినందనలు తెలిపారు. చిన్నతనం నుంచి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న వెంకటేశ్వర్లు కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేయాలని సిపిఐ ఎం పెన్ పహాడ్ మండల కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినందుకు సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కి జిల్లా నాయకత్వానికి వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిఘటన పోరాటాలే అజేయం.

వి. కోటేశ్వరరావు ఏ ఐ కె ఏం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ప్రతిఘటన పోరాట సేనాని, భారత విప్లవోద్యమ అగ్ర నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాలుగు దశాబ్దాల క్రితం చనిపోయిన ఆయన చూపిన పోరాట మార్గం అనుసరనీయం, ఆచరణీయమని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు.విప్లవోద్యమంలో అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు స్మరించుకుంటున్న సందర్భంగా ఈరోజు సూర్యాపేటలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సభను సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గంట నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముందు సి పి రెడ్డి చిత్రపటానికి సిపిఐ (ఎమ్ .ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పోరాటపటము ను అలవర్చుకొని ఇంజనీరింగ్ కాలేజీలో బహిష్కరణకు గురై పీడిత, తాడిత ప్రజల కోసం అంకితమయ్యి విప్లవ కమ్యూనిస్టు రాజ్యం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. తన జీవితకాలంలో 30 సంవత్సరాలు విప్లవోద్యమానికి, 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపారని కొనియాడారు. తెలంగాణ సాయుధరైతంగా పోరాట ప్రభావం తో వచ్చి జైలు జీవితాన్ని గడిపారని, ఆ పోరాటాన్ని విరమించడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. 1952లో కర్నూలు జిల్లాలో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజల తరపున అనర్గళంగా వాయిస్ ని వినిపించారు. 1964లో సిపిఐ నుంచి సిపిఎం గా విడిపోయే సందర్భంలో రాజకీయ పోరాటాన్ని చురుకుగా ప్రదర్శించారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్యలతో కలిసి సిపిఎం రివిజనిస్టు సిద్ధాంతాలను ఎండగడుతూ సిపిఎం నుండి తెగ తెంపులు చేసుకొని విప్లవ పంథా ను రూపొందించి మార్క్సిస్టు సిద్ధాంతకర్తగా ఈ దేశ నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజం,లేనినిజం, మావో ఆలోచన విధానాన్ని అన్వయింపజేసి గోదావరి లోయ లో ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మాణం చేశారని అన్నారు. ఏజెన్సిలే కేంద్రంగా ప్రతిఘటన పోరాటాల వెల్లువలో లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టారని అన్నారు. ఆ పోరాట మార్గమే నేడు దేశంలో ఆచరణీయమని, అనుసరణీయమని తేటతెల్లం చేస్తూ రుజువు చేస్తుందని అన్నారు. దున్నేవానికి భూమి కేంద్రంగా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేసి అనేక భూములు పంచిపెట్టారని అన్నారు. మోడీ ప్రభుత్వం మూడు రైతు చట్టాలను కార్పొరేట్ల ఆనుకూలంగా తెస్తే ఢిల్లీలో రైతాంగం సంవత్సరం కాలం పాటు పోరాటం చేసి ఆ చట్టాలను వెనక్కు తీసుకునే విధంగా ప్రతిఘటించారని అన్నారు. ఢిల్లీలో షాహిన్ బాగ్ లో పౌరసత్వ చట్ట సవరణకు వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వాటినీ వెనక్కు తీసుకునే విధంగా పోరాటం కొనసాగిందని అన్నారు. ఆ ప్రతిఘటన పోరాటాలే ఈ దేశానికి దార్శణికం, ఆ పోరాటాలే అజేయం అని అన్నారు. అమరవీరులు అందించిన పోరాట స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఏం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, కాకి మోహన్ రెడ్డి, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, కోట మధుసూదన్ రెడ్డి, సామ నర్సిరెడ్డి, మేకల మేకల కనకారావు, గండు నగేష్, పోరెండ్ల దశరథ, పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కంచనపల్లి శ్రీను, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, వీరబోయిన రమేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పై డ్రామాలు ఆడుతున్న అధికార ప్రతిపక్ష పార్టీలు

- అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఇవ్వకుండా బీఆర్ఎస్ మోసం చేస్తే
- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు ఇవ్వకపోవడానికి గల ఆంతర్యం ఏమిటి?
- దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీలు తక్షణమే క్షమాపణ చెప్పాలి
- దళిత బంధు నిధులు బేషరతుగా విడుదల చేయాలి
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొలుగూరి సూర్య కిరణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



దళిత బంధు పేరిట హుజూరాబాద్ లో అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద గత ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దానికి ప్రత్యేకమైన అకౌంట్ తీసి పది లక్షల రూపాయలు అకౌంట్లలో వేసి మొదటి విడత కింద ఐదు లక్షలు మంజూరు చేసి రెండవ విడత మంజూరు చేయకుండా అకౌంట్లను ఫ్రీజింగ్ చేసి టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రెండవ విడత దళిత బంధు నిధులు మంజూరు అవుతాయని ఓట్లు దండుకొని కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఈ విషయంపై సంవత్సర కాలం నుండి పట్టించుకోలేదు ఇట్టి విషయమై దళిత సంఘాలు మరియు దళిత బంధు సాధన సమితి ధర్నాలు రాస్తారోకోలు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆందోళన ఉదృతం చేసిన క్రమంలో దీనిని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు పైలెట్ ప్రాజెక్టు కింద డబ్బులు మంజూరు అయి అకౌంట్ లలో డబ్బులు ఉన్నా కూడా ఈ పథకాన్ని రెండవ విడత ఎందుకు ఇవ్వడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గారు ఈ విషయమై ఎందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించ లేకపోతున్నారు తక్షణమే తెలపాలని డిమాండ్ చేశారు రెండు పార్టీల మధ్య జరుగుతున్న గొడవకు మధ్యలో దళితులు ఇబ్బందులు పడుతున్నారు అసలు ప్రభుత్వానికి ఈ పథకాన్ని కొనసాగించే ఉద్దేశం ఉందా లేదా దరఖాస్తులు ఇవ్వాలని ఒకరు అధైర్య పడొద్దు ఆదుకుంటాం అని మరొకరు పోటాపోటీగా పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు తప్ప అసలు ఈ పథకాన్ని ఇచ్చేది ఎవరు? ఆపేది ఎవరు? స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దల పైన మరియు కాంగ్రెస్ నాయకుల పైన ఉంది దళిత బంధు పేరిట రాజకీయాలు మాని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# దళితబందు కోసం మీ యం.ఎల్.ఎ. పదవికి రాజీనామా చేయాలి..!



రాజీనామా చేస్తే రెండో విడుత దళిత బంధు వస్తుంది"
తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం నియోజక వర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం నియోజక వర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాచపల్లి సాగర్, పుల్యాల నరేష్ మాట్లాడుతూ...ప్రాణత్యాగం చేస్తా అంటున్నారు కదా యం.ఎల్.ఎ. దళితబంధు రాకపోతే ప్రాణత్యాగం అవసరం లేదు. మీరు యం.ఎల్.ఎ. పదవికి రాజీనామ చేస్తే చాలు యం.ఎల్.ఎ. ఒకప్పుడు దళిత బంధు ఆపింది తమరు మళ్ళీ ఇవ్వాలి అనడం విడ్డురంగా వుందని గుర్తు చేశారు.యం.ఎల్.ఎ. ఎలక్షన్ భాగంగా దళితబంధు రెండో విడుత వస్తే తను గెలువని తెలిసి రెండో విడుత నిధులను ఆపివేసి తరువాత తాను యం.ఎల్.ఎ. గెలిచాక హుజురాబాద్ ప్రజలు తనను ఏం అంటారో తెలిసి ఫ్యామిలీ అడ్డుపెట్టుకొని ఎలక్షన్ గెలిచిన తరువాత దళితబంధు ఇవ్వాలని ప్రజలను తప్పు త్రోవ పట్టించే విధంగా హుజురాబాద్ రణరంగం కావాలని ప్రజలను రెచ్చగోట్టె మాటలను మాట్లాడుతూ నాకు మీరు 09 తేదిన దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడం మీరు యం.ఎల్.ఎ.గా ఉన్నరుగా. మీరు ఒక ఫోన్ కాల్తో ఇ.డి. లేదా కలెక్టర్ ద్వారా ఒక రిపోర్టు తీసుకొని వెళ్ళి ప్రజల తరుపున మాట్లాడాలిగా ఆది కాకుండా ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తు వారిపై కేసులు, లారీచార్చి అయ్యేలా వ్యవరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో భయంక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అందుకు గాను మీరు చెయాలిసింది మీ యం. ఎల్.ఎ. పదవిని మా దళితుల కోసం త్యాగం చెస్తే సరిపోతుంది. ఎందుకంటే బై ఎలక్షన్లో భాగంగా ఈటల రాజేందర్ రాజీనామా చేయడం వల్ల దళితబంధు వచ్చింది. అందుకని ఇప్పుడు మీరు రాజీనామా చేస్తే దళితబంధు రెండో విడుత హుజురాబాద్ నియోజక వర్గ ప్రజలకు వస్తుందని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమములో తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, మండలం నాయకులు రాచపల్లి రాజశేఖర్, శనిగరపు తరుణ్, రాచపల్లి వంశీ, రాజు, నవీన్, గణేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాతో దద్దరిల్లిన హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా





దళిత బంధు రెండో విడత రాని దళితుల కుటుంబాలు. వేల మంది దళితులతో ధర్నాకు కదిలిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.అంబేద్కర్ కి పూలమాల వేసి ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్. ధర్నాని అడ్డుకొని ఎమ్మెల్యే, దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. ప్రజగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలంటూ, రెండో విడతకు సంబంధించి శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళితుల దళితుల కుటుంబాలు హాజరయ్యాయి. దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టకముందే కొంతమంది దళితులు కౌశిక్ రెడ్డిని మీరు మా వెంట అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా చేసి దరఖాస్తు స్వీకరణ చేస్తే బాగుంటుందని అన్నారు. దళితులను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి ప్రసంగం ప్రారంభించడంతో దళిత బందు కోసం మా వెంట ఉంటారా మాకోసం పోరాడుతారా లేదా అంటూ దళితులంతా ముక్తకంఠంతో కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రాణమైన ఇస్తా మీకోసం అని చెప్పారు. అనుకున్నదే తడువుగా దళితుల ను అందరితో కలిసి ధర్నా కోసం చౌరస్తా వైపు కదిలారు. ఇంట్లోంచి బయటకు వస్తున్న కౌశిక్ రెడ్డిని పోలీసులు నిలువరించాలని చూసిన ఎంతకు వినకుండా వేల మందిని వెంట వేసుకొని అంబేద్కర్ చౌరస్తా కు కదిలాడు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం డప్పు కొడుతూ ధర్నాకు దిగారు. పోలీసులు ఎంత వారించినా దళితులు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగి తమకు రెండ వ విడత దళిత బంద్ వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నాకు దిగిన కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్దానం జరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా కౌశిక్ రెడ్డి వినకుండా ధర్నాకు దిగారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా దళితులంతా అడ్డుగా నిలుచున్నారు. కొంతమంది పోలీసులు తీసుకువచ్చిన వాహనాలకు అడ్డం పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి కౌశిక్ రెడ్డిని నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్ చేశారు. అనంతరం దళితులంతా కలిసి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో బైటాయించారు. కౌశిక్ రెడ్డి వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితులంతా కలిసి మా కోసం కొట్లాడే నాయకున్ని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు రెండు గంటల పాటు పోలీసులు ఎంత నెట్టేసిన తిరిగి ధర్నాకు దిగారు. ఒకవైపు పోలీసులు ధర్నా విరమింప చేస్తుంటే మరోవైపు మరికొంతమంది వచ్చి ధర్నాకు కూర్చున్నారు. ధర్నాకు దిగిన దళితులు ఎంతకు వినకపోవడంతో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు హుజురాబాద్ జమ్మికుంట సిఐలు తిరుమల్ గౌడ్, వరగంటి రవి ధర్మాను విరివింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారెపల్లి సుశీల తోపాటు దళిత సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు అస్వస్థత....దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ ధర్నాకు దిగిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు.కేసులు పెట్టిన, ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళిత బంధు రెండో విడత విడుదల సందర్భంగా అస్వస్థతకు గురి అయిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై ఎన్ని కేసులు పెట్టిన చివరకు తన ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. దళిత బంధు రెండో విడత విడుదల చేసే వరకు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని చెప్పారని, వెంటనే ప్రతి దళితునికి 12 లక్షలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు బాధితులందరికీ కెసిఆర్ వారి అకౌంట్లో వేసిన పదిలక్షలను ఫ్రిజింగ్ ఎత్తివేసి వారికి ఇవ్వాలని అన్నారు. దళిత బందు ఇవ్వకుంటే ఇంతకంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## స్మశానం శుభ్రం చేయించిన కార్యకర్తలు





ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈరోజు 41వ డివిజన్ ఎస్సీ కాలనీలోని స్మశానవాటిక,గుండం శుభ్రం చేయడం జరిగింది.గత వారంలో మున్సిపాలిటీ గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేయగా ఈరోజు మున్సిపాలిటీ వారిని మరియు శానిటైజర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారిని పంపియడం జరిగింది. అనంతరం కలకోట్ల.యాకూబ్ మాట్లాడుతూ ప్రజలు ఇందులో ఎవరు మల విసర్జన చేయకూడదు మరియు ఇచ్చట మద్యం సేవించరాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 41వ డివిజన్ అధ్యక్షులు మంద.సన్నీబాబు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణుకుంట్ల.నరేష్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా చింతాబాబు మాదిగ.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కోదాడకు చెందిన చింతా బాబు మాదిగ నియామకం అయ్యారు. శనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ చింతా బాబును ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణకై చింతాబాబు మాదిగ గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి అభ్యున్నతకై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని సీనియర్ నాయకుడిగా వారి సేవలను గుర్తించి నియమించినట్లు తెలిపారు.అనంతరం చింతాబాబు మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు మేడి పాపయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు, ప్రధాన కార్యదర్శిమరికంటి అంబేద్కర్ మాదిగ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పల్లేటి లక్ష్మణ్ మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహం సాక్షిగా.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై

### పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



అంబేద్కర్ విగ్రహం సాక్షిగా, హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు.దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా..? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు.

# మానవత్వం చాటుకున్న యం యస్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: నవంబర్:09



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిన్న ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మరణించారు రెడ్డి కాలనీ లో నివాసం ఉంటున్న హాలియా గూర్క బహద్దూర్ కుటుంబానికి కి యం యన్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మంద నరేందర్ రెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అందరరం కలసి అంత్యక్రియల ఖర్చులకు మరియు ఆర్థికం గా తలా కొంత సహాయం చేద్దాం సహాయం చేయదలచిన వారు 9985425425 నంబర్ కి ఫోన్ పే లేదా గూగుల్ పే లో కొడితే వారికి అందిస్తాము వచ్చిన విరాళాలను ఒక లిస్టు రూపంలో గ్రూప్లో పోస్ట్ చేస్తాను నిరుపేద కుటుంబానికి అందరూ తోచిన సహాయం చేయండిసహాయం చేయదలచిన వారు 9985425425 నరేష్ కంప్యూటర్స్ నంబర్ కి ఫోన్ పే లేదా గూగుల్ పే లో కొడితే వార్డ్ కౌన్సిలర్ ద్వారా ఆ కుటుంబానికి అందిద్దాము వచ్చిన విరాళాలను ఒక లిస్టు రూపంలో గ్రూప్లో పోస్ట్ చేస్తాను అమౌంట్ కొట్టిన తర్వాత స్లిప్పును ఇదే గ్రూపులో షేర్ చేయగలరు నిరుపేద కుటుంబానికి అందరూ తోచిన సహాయం చేయండి100 రూపాయల నుండి మీకు తోచిన సహాయం చేయండి





# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్
ప్రజా గొంతుక నవంబర్ 9 అశ్వారావుపేట



నియోజకవర్గం దమ్మపేట మండలం చిల్లగుంపు గ్రామంలో కాకా వెంకటేష్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభకు ముందు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సభ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.భూమి కోసం,ఋక్తి కోసం,దేశ ప్రజల విముక్తి కోసం,ప్రజఉద్యమాల్ని నిర్మిస్తు ప్రజల కోసం తమ అమూల్య మైన ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టుల త్యాగాలు మరవద్దని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలే ప్రాణంగా సిద్ధాంతమే ఊపిరిగా మనసులో నింపుకొని కడుపులో మాట బయట పెట్టకుండా అమరుల ఆశయాలను శిఖరాలకు ఎత్తిచూపుతూ కుటుంబాలను సైతం విడిచిపెట్టి గ్రామ స్థాయి నుంచి ప్రపంచ ప్రజల ఐక్యత కోసం పోరాడి అమరులైనటువంటి పొట్ల రామ నరసయ్య,చంద్ర పుల్లారెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమెల నాగిరెడ్డి,రాయల సుభాష్ చంద్రబోస్,డివి కృష్ణ,నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్,ఎల్లన్న,లింగన్న,దొరన్న,బాటన్న,ధర్మన్న, కాచినపల్లి అమరవీరులు కోటన్న,పరశురామన్న,చింత లక్ష్మి,నంబూరి సీతారామరాజు,సుసేన,రాయల చంద్రశేఖర్ లాంటి ఎందరో నాయకులు పోలీసుల దొంగ ఎదురుకాల్పుల్లో అమరులైనారని,వారి ఆశయాలను కొనసాగించడమే,మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు,అమరుల బాటలో మనమందరం నడుద్దామని దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు,కార్మిక వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు మనమందరం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్లం నగేష్ బొగ్గం రాజులు,కుంజా పాపారావు,రాజ్ కుమార్,సోయం నగేష్,బొగ్గం రాము,తొడం బుజ్జి,కాకా బజారు వరలక్ష్మి,రాధ,ముత్తమ్మ తదితరులు

# జడ్.పి.హెచ్. ఎస్ హాలియా పాఠశాలకు పూర్వ
## విద్యార్థుల దాతృత్వం గొప్పది ఎంఈఓ అనుముల.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా: నవంబర్ :09





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం జడ్.పి.హెచ్.ఎస్ హాలియా పాఠశాలలో1995-2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు 10 వేల రూపాయల విలువ చేసే ఆరు కుర్చీలు, 10 గోడ గడియారాలు జడ్.పి.హెచ్.ఎస్ హాలియా పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూండా కృష్ణమూర్తి , అధ్యక్షత వహించి మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత కూడా చదివిన పాఠశాలను గుర్తుంచుకొని పాఠశాలకు కావలసిన వస్తువులను దాతృత్వంతో బహుకరించడం సంతోషకరమని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి గురువర్యులైన చెన్ను నాగిరెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు ని సన్మానించి నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి వెంకటేష్ మాట్లాడుతూ నాటి పరిస్థితులతో పోల్చితే నేడు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలబడి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, వెంకటయ్య ,అశోక్, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# పోయిన ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు



ప్రజా గొంతుక పెబ్బేర్

మొబైల్ దొంగతనం,నకిలీ మొబైల్ పరికరాలను అరికట్టడానికి టెలికమ్యూనికేషన్ విభాగం అభివృద్ధి చేసిన ప్లాట్ ఫారామ్ అయిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి మన్యం యాదవ్ రాఘవేంద్ర గౌడ్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ను ఉపయోగించి తెలంగాణ పోలీసులు రెండు సెల్ ఫోన్ లను పెబ్బేర్ లో దొంగలించిన మొబైల్ ఫోన్లను ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలంగాణలో సిఈఐఆర్ పోర్టల్ అన్ని పోలీస్ స్టేషన్లో పని చేస్తుందన్నారు.

# నియోజకవర్గ కోఆర్డినేటర్ గా కల్లోజి రవికుమార్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని కల్లోజి రవికుమార్ ను కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ గా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే క్రిస్మస్ సెలబ్రేషన్స్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి కోఆర్డినేటర్ గా కల్లోజీ రవి కుమార్ ని నియమించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్.ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బాధ్యత ఇచ్చిన చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# హైకోర్టు న్యాయవాదిగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందిన

ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ కి హార్దిక శుభాకాంక్షలుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:09



14 సంవత్సరాలు గా నాగార్జునసాగర్ నియోజకవర్గ నిరుపేద విద్యార్థుల కి నిరుద్యోగ యువత కి బడుగు బలహీన వర్గాల కి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ నేడు హైకోర్టు న్యాయవాదిగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సి వో పి పొంది న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ అయిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ తన న్యాయసేవలతో పేదవర్గల కి మంచి జరగాలని చైతన్యం నింపాలని కోరుకుంటున్నాము

# ములుగు జిల్లా కోర్టులో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 9: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాను సారంగా, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ లక్ష్మి నారాయణ అలిశెట్టి పాల్గొని మాట్లాడుతూ,న్యాయ సేవా అధికార సంస్థ గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహనా కల్పించాలని, రూరల్ ఏరియాలో చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్ ,లేబర్ ఆక్ట్ గురించి అవగాహనా కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవా అధికారం సంస్థ దినోత్సవాన్ని పురస్కరించు కొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్. వి. పి. సూర్య చంద్రకళ, టి.కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు , జే. సౌక్య అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, జెనరల్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, న్యాయవాదులు మేకల మహేందర్, కోర్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలి


మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు భూ కబ్జాలపై విచారణ చేపట్టవలసిందిగా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే అండదండతో అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ఒక కౌన్సిలర్ భర్త రోడ్డుకు అడ్డంగా షెడ్డు నిర్మించి అదేమిటని ప్రశ్నించగా మున్సిపల్ సిబ్బందిపై దౌర్జన్యంతో దాడికి దిగి వాళ్లను భయభ్రాంతులకు గురి చేయడం ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.మహిళా సంఘానికి సంబంధించిన ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని తెలపడం జరిగింది.ఎమ్మెల్యే తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే వాటిని ఖండించినందుకు థర్డ్ క్లాస్ వ్యక్తులతో మాపై ఎదురుదాడికి దించుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సుంకరి రమేష్,సజ్జు, పూదరి రేణుకా శివ కుమార్, పార్లపల్లి నాగరాజు, మైస మహేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09



శనివారం సంగారెడ్డి పట్టణంలోని 22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు జిల్లావ్యాప్తంగా 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు రిజర్వ్డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు 10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా వేగంగా ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు ఉదయం ఏడు గంటలకే ఈ సర్వే మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే ప్రక్రియ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఈ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్ ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా రథసారథి శ్రీమతి గోదావరి అంజి రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 09



ఆధ్వర్యంలో సంస్థగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బసవ లక్ష్మీనరసయ్య మెంబర్షిప్ ఇంచార్జ్ ఆదెల్లి రవీందర్ గారు సుభాష్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి అనంతరావు కులకర్ణి మాణిక్ రావు రాష్ట్ర నాయకులు సంఘప్ప జిల్లా అధికార ప్రతినిధి రాజ గౌడ్ సంగారెడ్డి జిల్లా ఉన్నటువంటి రాష్ట్ర జిల్లా పదాధికారులు జిల్లా రాష్ట్ర సీనియర్ నాయకులు అసెంబ్లీ కన్వీనర్లు కో కన్వీనర్లు అసెంబ్లీ ఇన్చార్జిలు సభ్యత్వ నమోదు ఇన్చార్జులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల్ అధ్యక్షులు మండల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ మునుగోడు నియోజకవర్గ భూములకు ప్రజలకు తాగునీరు అందించాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య.

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:



నిత్యము కరువు కాటకాలకు గురవుతున్న మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించుటకు సంబంధిత ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం డిండి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం 8వ మండల మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పాలకుల నిర్లక్ష్యం మూలంగా దేవరకొండ మునుగోడు ప్రాంతాలలోని భూములన్నీ సాగునీరు లేక బీడుగా పడవబడి ఉన్నాయని అలాగే రెండు ప్రాంతాల్లోని ప్రజలు ఫ్లోరైడ్ మూలంగా అంగవైకల్యంతో అనారోగ్యంతో జీవనం గడుపుతున్నారని ఆయన అన్నారు.పనులు లేక ప్రాంతంలోని పేదలు కూలీలు బ్రతుకుతెరువు కోసం వలస బాట పడుతున్నారని ఇప్పటివరకు పరిపాలించిన పాలకులకు వలస నివారించాల్సిన కనీస చిత్తశుద్ధి లేకపోవడం మూలంగా నిత్యము కరువు కాటకాలకు గురవుతూ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కరువు పీడిత ప్రాంతాలుగా దేశంలోనే మునుగోడు అగ్రభాగాన ఉందని , వెంటనే సంబంధిత ప్రాజెక్టులను పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని అన్నారు జిల్లాలోని దేవరకొండ మునుగోడు ప్రాంతాలలోని వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అలాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు.ప్రాజెక్టు, పూర్తి చేయటానికి కావలసిన ప్రత్యేక నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఎర్రజెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగురవేశారు ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య రైతు సంఘం. జిల్లా నాయకులు బి.లింగయ్య మండల నాయకులు బుషిపాక.నిరంజన్ ఆలేటి లాలయ్య కూర పార్వతమ్మ నల్ల మంజుల నల్ల భారతమ్మ యాదగిరి ఎత్తవు బాలయ్య బి. బాలయ్య ఎ.బక్కయ్య చిన్న నిరంజన్ మల్లయ్య జి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతనంగా మండల కమిటీని ఎన్నుకున్నారు మండల కార్యదర్శిగా బి నిరంజన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇజ్జగిరి రాములు.



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో బండ నాగరం పంచాయతీ సెక్రెటరీ భరత్ కిషోర్, సర్వే అధికారులు, మరియు,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, మాజీ కొడువటూరు దేవస్థాన చైర్మన్ చల్ల సురేందర్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి లు పాల్గొని, ప్రజలంతా అధికారులకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించి సక్రమంగా నమోదు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో, మానేపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు,

# ములుగు జిల్లా కేంద్రంలో, సమగ్ర కుటుంబ సర్వేను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టీఎస్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్బీ కే అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 9: ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కై ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో, నేడు శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రం లోనీ శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్.1 లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు.మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనాఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని, ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని, ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# నేతకాని కులానికి "ఏ" కేటగిరి కేటాయించాలి: నేతకాని రాష్ట్ర

## నాయకులు కావిరి చిన్ని కృష్ణ, గోగు మల్లయ్య.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.

ములుగు నవంబర్ 9: ములుగు జిల్లా, వెంకటాపూర్ (రామప్ప) మండలం, బూర్గంపేట గ్రామంలో తెలంగాణ నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి సమావేశం నేతకాని కుల జిల్లా నాయకుడు జాడి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాన డిమాండ్స్ 1 నేతకాని కులానికి ఏ కేటగిరి కేటాయించాలి. 2 కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పోడు వ్యవసాయం భూములకు పట్టాలు పంపిణీ చేయాలి. చెన్నూరు ఎమ్మెల్యే కాక వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు వెనుకకు తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ముఖ్య సమావేశానికి రాష్ట్ర నాయకులు టిఎన్ఆర్పిఎస్ అధ్యక్షులు కావిరి చిన్నికృష్ణ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య హాజరై నేతకానిల సమస్యల గురించి వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నేతకానిలు ఎస్సీలుగా గుర్తింపబడి జీవనం కొనసాగిస్తున్నారు కానీ, మనకు స్వాతంత్రం వచ్చి 77సంవత్సరాలు కావస్తున్న ఎన్నో రాజకీయ పార్టీలు మారిన, చట్టాలు మారిన నేతకానిల బ్రతుకులు ఏ మాత్రం మారలేదనీ,నేతకాని కులం వారు పూర్వం నుండి చూచి నట్లయితే బట్టలు నేసేవారని, అలాగే కాలక్రమేనా దేశంలో మిషనరీ విధానం రావడంతో నేతకానిలు నేసిన వస్త్రములు బట్టలు అమ్ముడు పోక, కూలీ నాలి చేసి జీవనం కొనసాగిస్తున్నారని, నేతకాని కులం వారు అదిలాబాదు నుండి, ఇటు భద్రాచలం వరకు ఇరువైపులా గోదావరిని ఆనుకొని పోడు భూములు కొట్టుకొని అలాగే ఎక్కువ శాతం అటవీ ఉత్పత్తులపై చీపురు కోపిరి తఖ ఇప్ప పరిక ఇంకా అనేకమైన అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఇటు రాజకీయంగా ఇటు, ఉపాధి లేక ఉన్నత విద్యకు దూరంగా ప్రభుత్వ ఫలాలు పొందక ప్రభుత్వాలు నేతకాని కులాన్ని ఏమాత్రం పట్టించుకోక రెక్కాడితే గాని, డొక్కాడని జీవితాలతో జీవనం కొనసాగుతున్నామని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో సుప్రీంకోర్టు తీర్పుమేరకు ఎస్సీల వర్గీకరణ ఆయా రాష్ట్రాలు మెజార్టీ ప్రజలతో ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు వెళ్ళడంతో, ఆయా రాష్ట్రాలు వర్గీకరణ కోసం ప్రయత్నాలు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న క్రమంలో తెలంగాణ నేతకాని కులాని ఏబిసిడిల భాగంగా నేతకానిలు అట్టడుగు వర్గంలో ఆర్థికంగా వెనుకబడి తినబోతే తిందులేక జీవనంతో కొనసాగిస్తున్నాం కాబట్టి, మాకు వర్గి కరణలో బాగంగా ఏ కేటగిరి కేటాయించాలని మా ప్రధాన డిమాండ్ చేస్తున్నామని అలాగే మాకు సపరేటుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పోడు కొట్టుకున్న భూములకు ఏజెన్సీ ప్రాంతాలలో జీవిస్తున్న నేతకానిలకు పట్టాల పంపిణీ ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. మా నేతకాని కులం పైన చెన్నూరు ఎమ్మెల్యే కాక వివేక్ వెంకటస్వామి అనుచిత వాక్యాలు మానుకోవాలని, మీరు అన్నటువంటి వాక్యాలు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. చెన్నూరు ఎమ్మెల్యే వివేక మాట్లాడుతూ, మాలలు నేతకాని కులం వారు ఒకటే అని మాట్లాడటం సిగ్గుచేటని అలాగే నేతకానిలు మాలలు ఒకటి కాదని నేతకాని కులమే ఒక కూలమని మేము ఏ కులానికి ఉపకులం కాదని మేము ప్రభుత్వానికి తెలియజేస్తూ ఇతర సంఘ నాయకులకు రాజకీయ నాయకులకు తెలియజేస్తూ ఇలాంటి వాక్యాలు మాట్లాడవద్దని వారిని మా సంఘం తరపున హెచ్చరిస్తూవారు మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకోవాలని మేము ఈ సభాముఖంగా డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ములుగు జిల్లా అధ్యక్షులు జాడి మూగ అన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సంపత్, రాష్ట్ర సీనియర్ నాయకులు దుర్గం రాజు రాష్ట్ర నాయకులు బీగొండ నరసింహారావు జిల్లా నాయకులు మావూరి వెంకన్న, కుల పెద్ద జాడి బానయ్య, మండల నాయకులు జాడి నరేష్, సమ్మయ్య అంతర్గాం సారయ్య, అంతర్గాం రామకృష్ణ, కొండ గొర్ల వెంకటయ్య, కొండ గొర్ల శ్రీను జాడి రాజన్న, జనగం లక్ష్మి జనం సమ్మక్క, భాగ్యక్క సెగ్గం సమ్మక్క, పంకిడి రజినీకాంత్ తదితరులు భూర్గంపేట గ్రామ సభను విజయ వంతం చేయడం జరిగింది.

# కొమ్మూరి చొరవతోనే చేర్యాల కు కోర్టు మంజూరు

## నియోజక వర్గ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కుమార్



ప్రజా గొంతుక/జనగామచేర్యాల ప్రాంతంలో కోర్టు ఏర్పాటు చేయాలని, చేర్యాల ప్రాంత అభివృద్ధి గురించితెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, పూర్తిస్థాయి కృషి చేసింది జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అని నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కుమార్ అన్నారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి కల్లబొల్లి మాటలతో నేనే చేపించాను అని చెప్పడం సిగ్గుచేటు అని 8 సంవత్సరాలు ఎమ్మెల్సీగా ఉండి ఈ ప్రాంతానికి ఏమి సేవ చేయకుండా కనీసం ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడని పల్ల రాజేశ్వర్ రెడ్డి నేను కోర్టు ఏర్పాటు చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు . కొన్ని అనుకూలమైన పత్రికల్లో వార్తలు రాయించుకోవడం తప్ప పల్లా రాజేశ్వర్ రెడ్డి కోర్టు కోసం మరియు ఈ ప్రాంతం కోసం ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు అన్నారు . ఇక ముందైనా, ఎప్పుడైనా ఈ ప్రాంతాని అభివృద్ధి చేయాలంటే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను తాము చేసినమని పనులుగా చెప్పుకోవడం బి ఆర్ ఎస్ వాళ్ళకి ఈ ఎమ్మెల్యేకి ఆనవాయితీగా మారింది అబద్ధపు ప్రచారం చేసుకోవడం తప్ప బీఆర్ఎస్ వాళ్లు మరియు ఎమ్మెల్యే ఈ ప్రాంతం కోసం చేసింది చేసేదేమీ లేదు అని వారు వ్యాఖ్యానించారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం...



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బండకింది బాల నారాయణ నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సమావేశానికి అధ్యక్షతన జరిగిన సమావేశానికి,కొత్తగా ఏర్పడిన మండల కమిటీ అనేక తీర్మానాలు చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ, బచ్చన్నపేట మండలం సముద్రమట్టానికి అత్యంత ఎత్తైన ప్రదేశం గా ఉంది మండలం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సాగు నీరు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని మండలంలో రిజర్వాయర్ లేక మండల ప్రజలు బోరుబావుల కింద పంటలు వేసుకుంటూ జీవనం గడుపుతున్నారని కానీ వరుసగా నాలుగు ఐదు సంవత్సరాల కాలం నుండి వర్షాలు సరిగా పడక బోరుబావుల ఎండిపోయి పంటలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కాబట్టి ఈ మండలంలో సాల్వాపురం మనసానిపల్లి ప్రాంతంలో రిజర్వాయర్ని కట్టాలని మండలంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని అలాగే మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలని మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని అప్డేట్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక వైద్యులు లేక అరకొర సౌకర్యాలతో నైట్ డ్యూటీ డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల సౌకర్యాలు కల్పించి డాక్టర్లను నియమించి మండల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని అలాగే బచ్చన్నపేట లోని గోపాల్ నగర్ 174 సర్వే నెంబర్ ప్రభుత్వ పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం 120 గజాల స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇవ్వాలనిమండలంలోని కొన్ని గ్రామాలకు ఈ తీర్మానాలను ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు చేయాలని కోరారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం రావుల రవీందర్ రెడ్డి ,ఎల్లయ్య, బైరగోని బలరాములు, పైన రాజు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, లక్ష్మి, కల్పన ,తదితరులు పాల్గొన్నారు.